క్లుప్తంగా

ఫిబ్రవరి 2న వేలం

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని బస్టాండ్ ఇన్ గేట్ వద్ద ఉన్న కనకదుర్గ అమ్మవారి ఆలయ షాపుల వేలాన్ని ఫిబ్రవరి 2న నిర్వహిచనున్నట్లు ఆలయ అధికారులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆలయ ఆవరణలోని నిమ్మకాల, కొబ్బరికాయల దుకాణాలు, పూజ సామగ్రి, కూల్‌డ్రింక్స్, వాటర్ బాటిల్స్ షాపులు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకోవడం, పూలు, పూల దండలు, చీరల విక్రయాలను సంబంధించిన షాపులను బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు.

పునర్వసు కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు

దుమ్ముగూడెం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో పునర్వసు నక్షత్ర సందర్భంగా గురువారం మాస కల్యాణం నిర్వహించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఉత్సవ విగ్రహాలను మండపంలోకి తీసుకుని వచ్చారు. కల్యాణోత్సవంలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, యూత్రా ధారణ, యజ్ఞోపవీత ధారణ, స్వామి వారి అమ్మవారి ప్రవర్లు, మధుపర్కాలు, మహా సంకల్పం మంగళాష్టకాలు, జిలకర బెల్లం మాంగల్య పూజ మాంగల్య ధారణ మంగళ హారతి, మంత్రపుష్పం చేపట్టి కల్యాణతంతు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ముఖ్య అర్చకులు శేషం కిరణ్ కుమార్ ఆచార్యులు, తాత్కాలిక పరిచారకులు భరత్‌కుమార్, ఆలయ ఇన్‌చార్జ్ ప్రసాద్, ఆలయ సిబ్బంది శివ,రాము పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆర్థిక సహాయం అందజేశారు. పక్షవాతంతో బాధపడుతున్న గౌరీ శంకర్‌కు, గుండె సంబంధిత వ్యాధితో సారపాకకు చెందిన ధర్మారావు ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మంథని వెంకటరామరాజు, కన్వీనర్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి..

బూర్గంపాడు: మోరంపల్లిబంజర గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు పాటిబండ్ల జయరామ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా.. అతని కుటుంబానికి భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో గురువారం రూ.18 వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు అలవాల రాజశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, బత్తుల వెంకట్రావు, నగులూరి గోవిందరెడ్డి, చందునాయక్, పొందు నగేష్, ఏడుకొండలు, నాగేందర్, పండు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఉద్యమకారుడికి నివాళి

చర్ల: మండల కేంద్రానికి చెందిన గిరిజన ఉద్యమనేత మడపా లక్ష్మణరావు అనారోగ్యంతో మృతి చెందగా గురువారం ఆయన మృతిదేహాన్ని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ సోంది వీరయ్య సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం మడపా లక్ష్మణరావు ఎన్నో పోరాటాలు సాగించారని అన్నారు. ఆయన వెంట జీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ, చర్ల సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు ఉన్నారు.

శిక్షణకు తరలిన నాయకులు

మణుగూరురూరల్: హైదరాబాద్‌లో ఎల్‌బీ స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ కన్వీనర్ల శిక్షణ శిబిరానికి స్థానిక అన్ని బూత్ స్థాయి కన్వీనర్లు, కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. వారిలో నియోజకవర్గానికి చెందిన 244 బూతుల కన్వీనర్లు, టీపీసీసీ సభ్యుడు డాక్టర్ చందా సంతోష్‌కుమార్, తాళ్లూరి చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, కృష్ణరెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణ, లతీఫ్, యేసెబ్ పాషా పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయండి

ములకలపల్లి: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16వ తేదీన చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే.రమేశ్ కోరారు. మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం జరిగిన సంఘ జనరల్‌బాడీ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. సంఘ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పిట్టల అర్జున్, మండల కన్వీనర్ నిమ్మల మధు, బుగ్గా వెంకటనర్సమ్మ, కె.ఇందిర. సాయిరత్న, మస్తాన్ పాల్గొన్నారు.

పల్లెల సమగ్రాభివృద్ధికి ప్రణాళిక

- పంచాయతీల వారీగా వివరాలు సేకరిస్తున్న అధికారులు
- రేపటితో ముగియనున్న గ్రామ సభలు
- 31లోగా పోర్టల్‌లో వివరాలు అప్‌లోడ్



తుమ్మలగూడెం పంచాయతీ గ్రామసభలో పాల్గొన్న అధికారులు, స్థానికులు

కరకగూడెం: పల్లెలు ప్రగతి దిశలో పయనించాలంటే సరైన ప్రణాళిక ఉండాలి. ప్రభుత్వం ఇదే దిశగా అడుగులు వేస్తోంది. పంచాయతీల వారీగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించేందుకు చర్యలు తీసుకుంటోంది. జాతీయ ప్రజాప్రణాళిక కార్యక్రమం కింద 2024–25 ఆర్థిక సంవత్సరానికి గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించడంతో పల్లెల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులు గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 27లోగా గ్రామసభలు నిర్వహించి వాటిని ఆమోదించాల్సి ఉంది. దీంతో మండలాల వారీగా పంచాయతీల్లో అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులు ఇప్పటికే ప్రత్యేక చర్యలకు చేపట్టారు. గ్రామ సభల్లో ప్రజలు కూడా గ్రామాల్లో చేపట్టాల్సిన పనులను అధికారుల దృష్టికి తీసుకొస్తున్నారు.

పంచాయతీ కార్యదర్శులు కీలకం

గ్రామాల్లో అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన పంచాయతీ కార్యదర్శుల నేతృత్వంలోనే కొనసాగుతోంది. గ్రామసభలు ఏర్పాటు చేసి అన్నిశాఖలను సమన్వయం చేస్తూ అభివృద్ధి నివేదికలను రూపొందిస్తున్నారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆయాశాఖల ద్వారా గ్రామ స్థాయిలో అమలవుతున్న పథకాలు, కార్యక్రమాల ద్వారా లబ్ధిపొందిన తీరుపై ప్రగతి నివేదికలు తయారు చేస్తున్నారు. గ్రామాల అభివృద్ధికి గ్రామస్థాయి కార్యచరణ, అందుకు తగిన ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు.

ఏ అంశాలపై ప్రణాళికలు?

గ్రామాభివృద్ధి ప్రణాళికలను పక్కాగా రూపొందించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలి, ఏఏ అంశాలు అందులో పొందుపరచాలి అనే విషయాలపై ఇప్పటికే ఉన్నతాధికారులు పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. ఆ వివరాల ప్రకారం.. గ్రామాల్లో పేదరికం లేకుండా మెరుగైన జీవనోపాధి, ఆరోగ్యవంతులుగా ఉండేందుకు తగిన కార్యక్రమాలను ప్రణాళికల్లో పొందుపరుస్తారు.

పంచాయతీలకు సరిపడా నీరు, పచ్చదనం పరిశుభ్రత, పారిశుద్ధ్యం, స్వయం సమృద్ధి, ఇంకుడు గుంతలు, నీటి సంరక్షణ, వ్యవసాయ అనుబంధ పనులు, మౌలిక సదుపాయాల కల్పన, సామాజిక భద్రత, మహిళల సాధికారత, గ్రామాల్లో సుపరిపాలన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. వీటి కోసం అవసరమైన బడ్జెట్‌ను ప్రత్యేకంగా తయారు చేస్తారు. ఈ మేరకు రేపటితో పల్లెల్లో గ్రామసభలు పూర్తిచేసి చేపట్టాల్సిన పనులకు తీర్మానం చేయాల్సి ఉంటుంది. ఈ నెల 31 నాటికి ఈ–గ్రామ్ స్వరాజ్ పోర్టల్‌లో వాటి వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది.

గ్రామాలను అభివృద్ధి చేయాలి



అధికారులు, పాలకులు వెనుకబడిన గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి. ముఖ్యంగా గ్రామాల్లో సీసీ రోడ్లు, అంతర్గత మురుగునీటి వ్యవస్థలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. తూతూ మంత్రంగా అభివృద్ధి పేరుతో హడావుడి చెయ్యొద్దు. గ్రామ సభలో చేసే ప్రతీ పని వివరాలు ప్రజలకు క్లుప్తంగా తెలపాలి.

– దుర్గం సందీప్, తాటిగూడెం

సరైన ప్రణాళిక అమలు చేయాలి



పల్లెలు అభివృద్ధి దిశలో పయనించాలంటే సరైన ప్రణాళిక అమలు చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేసి పంచాయతీల వారీగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించేందుకు చర్యలు తీసుకోవాలి. మరిన్ని నిధులు కేటాయించాలి.

– ఎండి.అక్తర్, పద్మాపురం

ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం..



గ్రామాభివృద్ధి ప్రణాళికలను పక్కాగా రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి గ్రామ సభలు పూర్తి చేశాం. గ్రామీణాభివృద్ధిలో అన్ని శాఖలను భాగస్వామ్యం చేసి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు నడుచుకుంటాం.

– కుమార్ ఎంపీఓ, కరకగూడెం

ఆదివాసీల అభివృద్ధికి కృషి



చింతలపాడులో ఆదివాసీలతో మాట్లాడుతున్న సీఐ శివప్రసాద్

పినపాక: ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని సీఐ శివప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వలస ఆదివాసీ గ్రామమైన చింతలపాడులో పర్యటించిన ఆయన.. ఇక్కడి ప్రజలతో ముచ్చటించారు. ఆదివాసీ గ్రామాల్లో అభివృద్ధి కోసం ఇప్పటికే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోలార్ లైట్లు, వాటర్ ట్యాంకులు వంటివి ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి ఆదివాసీ గొత్తికోయ గ్రామాలను అభివృద్ధి పరుస్తామ అన్నారు. ఆదివాసులు అసాంఘిక కార్యక్రమాలకి దూరంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులు గ్రామాల్లోకి వస్తే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటప్పయ్య, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

చర్లలో ముగిసిన ‘సంకల్ప యాత్ర’

చర్లరూరల్: కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామ పంచాయతీల వారిగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చర్ల మండలంలో ముగిసింది. గురువారం కొత్తపల్లి గ్రామపంచాయతీలో జరిగిన యాత్రలో కార్యక్రమ కోఆర్డినేటర్ బిట్రగుంట క్రాంతికుమార్ ప్రధాన మంత్రి సురక్ష యోజన, ఆయుష్మాన్ భారత్, సుకన్య సమృద్ధియోజన తదితర పథకాలను వివరించారు. పోస్టల్, వైద్య ఆరోగ్య శాఖ, బ్యాంకుల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

బూర్గంపాడు: మోరంపల్లిబంజర జెడ్పీఎస్‌ఎస్‌లో పనిచేసి ప్రమోషన్‌పై బదిలీ అవుతున్న ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్‌ఎమ్‌డీసీ అధ్యక్షుడు కై పు సుబ్బరామిరెడ్డి, మేడగం లక్ష్మీనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు రుక్మిణీదేవి,రఘురామ్‌ప్రసాద్, టీ మోహన్‌బాబు, రామనాధం, మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

రసాభాసగా గ్రామసభ



దమ్మపేట పంచాయతీ కార్యాలయానికి తాళం వేస్తున్న సీపీఐ నాయకులు

దమ్మపేట: మండల కేంద్రం, దమ్మపేట గ్రామ పంచాయతీలో గురువారం నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది. గ్రామసభను సర్పంచ్ ఉయ్యాల చినవెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ గత మూడు నెలల్లో జరిగిన ఆదాయ, వ్యయాల గురించి వివరించారు. కాగా, గతంలో పంచాయతీలో జరిగిన అవినీతిపై స్థానిక సీపీఐ నాయకులు సర్పంచ్‌ను నిలదీశారు. పంచాయతీ కార్యాలయానికి సీపీఐ నాయకులు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. వార్డు సభ్యుల విజ్ఞప్తి మేరకు వేసిన తాళాన్ని తొలగించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పగడాల రాంబాబు, రాజిని రాంబాబు, జ్యోతి, లక్ష్మి, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

తునికాకు బోనస్ చెల్లించాలి

భద్రాచలంటౌన్: భద్రాచలం ఏజెన్సీలోని గిరిజనులకు తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్లను ఆయన గురువారం అవిష్కరించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మచ్చ వెంకటేశ్వర్లు, రేపాకుల శ్రీనివాస్, బత్తుల వెంకటేశ్వర్లు, గద్దం స్వామి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సంబరాలు

దుమ్ముగూడెం: తెలంగాణ రాష్ట్రంలో మినీ టీచర్స్ వ్యవస్థనే సమూలంగా తీసివేసిన సందర్భంగా దుమ్ముగూడెం ప్రాజెక్టు పరిదిలోని అంగన్‌వాడీ టీచర్స్ గురువారం విజయోత్సవాలు జరుపుకున్నాయి. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సెక్రటరీ ముఖ్య అతిథిగా పాల్గొని విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్‌లు ధనలక్ష్మి, సావిత్రి, ధనలక్ష్మి, నాగార్జున, సహన, మినీ టీచర్స్ పాల్గొన్నారు.

క్యాట్‌లో విద్యార్థుల ప్రతిభ

మణుగూరురూరల్: గత సెప్టెంబర్ నెలలో జరిగిన క్యాట్ లెవల్–2 పరీక్షల్లో మండలంలోని గుట్టమల్లారంలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు సత్తా చాటినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సాయికృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం విద్యార్థులకు అభినందనలు తెలిపి ఆయన మాట్లాడారు. క్యాట్ లెవల్–2లో 88మంది విద్యార్థులు పాల్గొనగా.. తమ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు నగదు బహుమతి అందుకున్నట్లు తెలిపారు. విద్యార్థుల విజయానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డీన్ ఎం.నరేష్, సి.బ్యాచ్ ఇన్‌చార్జ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు ఇవ్వాలి

మణుగూరురూరల్: కారుణ్య నియామకాల్లో భాగంగా మెడికల్ టెస్ట్ పూర్తి అయిన డిపెండెంట్లకు సత్వరమే నియామకపు పత్రాలు ఇవ్వాలని కోరుతూ గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై.రాంగోపాల్ యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం యూనియన్ ఆధ్వర్యంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాంగోపాల్ మాట్లాడుతూ.. ఉద్యోగ నియామక పత్రాలు జాప్యం కావడంతో అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే వారికి నియామకపు పత్రాలు అందజేసి శిక్షణ ఇచ్చే విధంగా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ నాయకులు మేకల ఈశ్వర్, మాజీ కార్మికులు ఇమాముద్దీన్, బి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన జాతర

దుమ్ముగూడెం: మండలంలోని కాటాయిగూడెం గ్రామంలో ఈ నెల 23వ తేదీ నుంచి మూడు రోజుల పాటు నిర్వహించిన శ్రీసమ్మక్క–సారాలమ్మ, నాగులమ్మ జాతర గురువారంతో విజయవంతంగా ముగిసింది. గత రెండు రోజులుగా జాతర కొనసాగుతోంది. జాతర ఆద్యాంతం సందడి వాతవరణం నెలకొంది. గురువారం భక్తులు తమ మొక్కుబడులను అమ్మవార్లకు చెల్లించుకున్న అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ జాతరకు దేవర బాలగా కోడి మధుమతి(సంతోష్) వ్యవహరించారు.

నంబర్‌ప్లేట్ లేకుంటే కఠిన చర్యలు



పట్టుబడిన వాహనాలతో పోలీసులు

అశ్వారావుపేటరూరల్: వాహనాలకు సంబంధించిన నంబర్ ప్లేటును ట్యాంపరింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ కరుణాకర్ హెచ్చరించారు. గురువారం అశ్వారావుపేట గ్రామ శివారులో స్పెషల్ డ్రైవ్ చేపట్టి వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో నంబర్ ప్లేట్ సరిగ్గా లేని, మాస్క్ వేసిన నంబర్ ప్లేట్‌లు, అసలు నంబరు ప్లేట్లు లేని వాహనాలను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. తొలిసారిగా చిక్కిన వాహనదారులను కౌన్సెలింగ్ చేసి, తక్షణమే వాటిని సరి చేయించి వదిలేశామని తెలిపారు. ఇవే తప్పులు పునరావృతమైతే వాహనదారులపై క్రిమినల్ కేసులు నమోదు, కోర్టులో హాజరు పరుస్తామ ఆయన హెచ్చరించారు. నంబర్ ప్లేట్లు సరిగ్గా లేని వాహనాల వల్ల నేరాలకు ఆస్కారం ఉంటుందని, నివారణ కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు పి.శ్రీకాంత్, శివరామకృష్ణ ఉన్నారు.

డీఎస్పీకి వినతి

మణుగూరురూరల్: మణుగూరు సబ్ డివిజన్ కార్యాలయంలో డీఎస్పీ రాఘవేంద్రరావును న్యాయవాది, బీఆర్‌ఎస్ పార్టీ యూత్ నాయకులు రుద్ర వెంకట్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పార్కింగ్ వాహనాలకు చలానా విధింపుపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రుద్ర వెంకట్ మాట్లాడుతూ.. పార్కింగ్ ఏరియాలో నిలిపిన వాహనాలకు పోలీసు వారు చలానాలు విధించడం సబబు కాదన్నారు. ప్రధాన రహదారి వెంబడి పార్కింగ్ ఏరియాలను గుర్తించి బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యపై డీఎస్పీ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఎస్సై రాజేష్, బైరి నరేష్ పాల్గొన్నారు.

ఎంపీ నామా పరామర్శ

దమ్మపేట: గుండె సంబంధిత ఆపరేషన్ చేయించుకుని, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డాకుల రాజేశ్వరరావును ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావులు గురువారం పరామర్శించారు. మండలంలోని పట్వారిగూడెంలోని రాజేశ్వరరావు నివాసంలో ఎంపీ, మాజీ ఎమ్మెల్యేలు ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యుల నుంచి అడిగి తెలుసుకున్నారు. పార్టీ అండగా ఉంటుందని అభయమిచ్చారు. సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, జల్లిపల్లి శ్రీరామమూర్తి, రావు జోగేశ్వరరావు, దారా యుగంధర్, దారా మల్లికార్జునరావు పాల్గొన్నారు,

పరుపుల వితరణ



పరుపులు అందజేస్తున్న దాతలు

చర్లరూరల్: చర్ల వనవాసీ కల్యాణ పరిషత్తులోని కొమరం భీం విద్యానిలయంలో చదువుతున్న విద్యార్థులకు హైదరాబాద్‌లో నివాసముంటున్న చర్ల వాసి చిప్పా శ్రీనివాసరావు తన తండ్రి చిప్పా లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం సుమారు రూ.8 వేల విలువ చేసే పరుపులను గురువారం అందజేశారు. ప్రాంత సేవా ప్రముఖ్ శివ శంకర్, వనవాసీ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, చర్ల నిలయ ప్రముఖ్ ప్రసన్న కుమారి, జవ్వాది మురళీకృష్ణ, రాంలక్ష్మణ్, నరసింహమూర్తి పాల్గొన్నారు.

ఐలు క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ శివాజీ

భద్రాచలంఅర్బన్: అల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) నూతన సంవత్సర క్యాలెండర్లను సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ శివాజీ గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐలు జిల్లా అధ్యక్షుడు ఎం.వి.ప్రసాదరావు మాట్లాడుతూ.. న్యాయవాదులు కొత్త చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, ఐకమత్యంగా ఉంటూ, సెమినార్లు, ఇతర కార్యక్రమాల్లో తరచు పాల్గొనాలని కోరారు. ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకొని వచ్చి రక్షణ కల్పించాలని అన్నారు. ఎం.గణపతిరావు, కె.విద్యాసాగర్, పి.నరసింహారావు, జి.నాగరాజు, టి.వసంతరావు, టి.చైతన్య, కె.శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్లు..

ములకలపల్లి: పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘ క్యాలెండనర్లను ఎంఈఓ శ్రీరామ్మూర్తి గురువారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోతు రవి పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ గుడ్ల పుల్లారావు, ఎంపీడీఓ బి.శ్రీను, ఎస్సై రాజమౌళిలను మర్యాదపూర్వరంగా కలిసి క్యాలెండర్, డైరీలను అందజేశారు. సంఘ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూక్యా శ్రీను, పూనెం పూర్ణ, బాధ్యులు శ్రీదేవి, నారాయణ, రామస్వామి, దస్రు, గీత, కృష్ణ, వెంకటేశ్వరరావు, కేజీబీవీ ఎస్ఓ సక్కుభాయి పాల్గొన్నారు.

శివాలయంలో చండీహోమం

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో చండీహోమం నిర్వహించారు. గురువారం పౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు జరిపించారు. అనంతరం చండీహోమాన్ని ఆలయ ప్రధాన అర్చకుడు సత్యనారాయణశర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు ఆలయంలో పూజలు చేసి, తీర్థప్రసాదాలను స్వీకరించారు.

ముగిసిన వృత్తివిద్య శిక్షణ

మణుగూరురూరల్: సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన వృత్తి విద్య కోర్సుల శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని గురువారం పీవీకాలనీ సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏరియా సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ మాట్లాడుతూ.. సామాజిక బాధ్యతతో సింగరేణి అందించిన ఈ శిక్షణలో పాల్గొన్న మహిళలకు, యువత ఆర్థిక స్వావలంభన దిశగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, ఇల్లెందు లేడీస్ క్లబ్ సభ్యులు కవిత శ్రీనివాసచారి, జి.భాస్కరి వెంకటరమణ, వీసం రమకృష్ణయ్య, సీనియర్ పీఓ సింగు శ్రీనివాస్, సేవ కార్యదర్శి షాకీర తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఇవ్వడంపై హర్షం

భద్రాచలంటౌన్: తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరామ్‌కు ఎమ్మెల్సీ ఇవ్వడంపై టీఎన్జీవోస్ జిల్లా మాజీ అధ్యక్షుడు చల్లగుళ్ల నాగేశ్వరరావు గురువారం ఓ ప్రకటనలో హర్షం వక్తం చేశారు. కోదండరామ్‌కు ఎమ్మెల్సీతో పాటు మంత్రి పదవిని ఇవ్వాలని ఆయన కోరారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం అన్ని ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాక్ పోలింగ్‌లు, ముగ్గుల పోటీలను నిర్వహించారు. విద్యార్థుల చేత ర్యాలీలు తీయించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో అతిథులగా పాల్గొన్న అధికారులు.. ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రతిజ్ఞ చేయించారు. బీఎల్‌ఓలను సన్మానించారు. మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన యువత ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు.

– సాక్షి నెట్‌వర్క్



మణుగూరురూరల్: ఓటర్ల దినోత్సవ ర్యాలీలో విద్యార్థులు



భద్రాచలంటౌన్: ర్యాలీని ప్రారంభిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్



దుమ్ముగూడెం: కళాశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధ్యాపకులు



మణుగూరురూరల్: అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ రాఘవరెడ్డి



బూర్గంపాడులో ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ తిరుమలచారి



పినపాక: బయ్యారం క్రాస్ రోడ్‌లో ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్



దమ్మపేట: ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో తహసీల్దార్, హెచ్‌ఎం, తదితరులు